# గిగ్ ఎకానమీకి ప్రజాదరణ - ఆదివాసీ హక్కుల పరిరక్షణ

### చందమామపై లైట్‌హౌస్

- చంద్రుడి ఉపరితలంపై లైట్‌హౌస్‌ను నిర్మించేందుకు నాసా ప్రయత్నిస్తుంది.
- చంద్రుడిపైకి వెళ్లాలనుకొనే వ్యోమగాములు, రోబోలకు ఈ లైట్‌హౌస్ ఉపయోగపడనుంది.
- లోకల్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసి సుస్థిరమైన లైట్‌హౌస్‌ను ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతుంది.
- దీని కోసం ఇప్పటికే లూనార్ నోడ్-1 (ఎల్ఎన్-1) నావిగేషన్ వ్యవస్థను పరీక్షించింది.




### చంద్రుడిపై లైఫ్ బ్యాంక్

- అంతరించిపోతున్న దశలో ఉన్న 10 లక్షల జాతుల జీవరాశులను బతికించాలన్న ఉద్దేశంతో ప్రపంచ జీవశాస్త్రవేత్తలు చంద్రుడిపై లైఫ్ బ్యాంక్ (Life Bank on the Moon)ను ఏర్పాటు చేయనున్నారు.
- చంద్రుడిపై ఆవాసం ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో భూమిపై ప్రమాదంలో ఉన్న జీవాల కణాలను చంద్రుడిపైకి తరలించి, వాటిని రక్షించాలని నిర్ణయించారు.
- దీనిలో భాగంగా డీఎన్ఏ, విత్తనాలు, కణాలు, కణజాలాలను ద్రవ నైట్రోజన్‌ను ఉపయోగించి ఘనీభవింపజేసి చంద్రుడిపైకి తరలిస్తారు.
- చంద్రుడి ఉపరితలంపై ఎలాగూ ఉష్ణోగ్రత 180 డిగ్రీల నుంచి 230 డిగ్రీలు ఉంటుంది. కాబట్టి జీవ పదార్థాలు భద్రంగా ఉంటాయని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

**చంద్రుడుపైనే ఎందుకు?**

- ఉష్ణోగ్రత: భూమితో పోలిస్తే చంద్రునిపై ఉష్ణోగ్రతలు చాలా తక్కువ స్థాయిలో ఉంటాయి.
- చంద్రుని ధ్రువాలు 410⁰F (-246⁰ C) గడ్డకట్టే ఉష్ణోగ్రతతో చాలా చల్లగా ఉంటాయి. కాబట్టి చంద్రునిపై లైఫ్ బ్యాంకును ఏర్పాటు చేయడానికి కృత్రిమ శీతలీకరణ పద్ధతులు అవసరం లేదు.
- భూమిపై ఇటువంటి పద్ధతులకు భారీ స్థాయిలో పెట్టుబడి అవసరమవుతుంది. చంద్రునిపై నమూనాలను రవాణా చేసిన తర్వాత, అదనపు ఖర్చులు ఉండవు.

### తొలి రైస్ ఏటీఎం

- దేశంలోనే తొలిసారి రైస్ ఏటీఎంను ఒడిశా ఆహార సరఫరా, వినియోగదారుల సంక్షేమ మంత్రిత్వ శాఖ ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో ప్రారంభించింది.
- ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా రేషన్ కార్డుదారుడు బయోమెట్రిక్ చేసిన అనంతరం ఏటీఎం స్క్రీన్‌పై రేషన్ కార్డు నంబరు ఎంటర్ చేస్తే 25 కేజీల వరకు బియ్యాన్ని పొందవచ్చు.
- ఒడిశాలోని 30 జిల్లాల్లో ఈ తరహా ఏటీఎంలను త్వరలోనే ఏర్పాటు చేయనున్నారు. ఇది విజయవంతమైతే దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో 'వన్ నేషన్ వన్ కార్డు పథకం'లో భాగంగా విస్తరించవచ్చు.
- వాస్తవానికి 2022లోనే అప్పటి ప్రభుత్వం ఈ తరహా ఏటీఎంలను ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేసింది. కానీ అది కార్యరూపం దాల్చలేదు. ఇందుకోసం 2021లో ప్రపంచ ఆరోగ్య కార్యక్రమం (WFP) తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. స్మార్ట్ మొబైల్ స్టోరేజీ యూనిట్ల ఒప్పందం కింద పంపిణీ వ్యవస్థను మార్చడం, ధాన్యం సేకరణ, రైస్ ఏటీఎంలు ఏర్పాటు వంటి ప్రాజెక్టులు చేపట్టింది.

**ఎందుకీ ఏటీఎం?**

- రేషన్ దుకాణాల వద్ద భారీ క్యూలను నివారించేందుకు ఈ ఏటీఎంను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేశారు.
- నిజమైన లబ్ధిదారులు మాత్రమే ఈ బియ్యం తీసుకునే వీలు కలుగుతుంది.
- బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడుతుంది. కొలతల్లో సైతం ఎటువంటి తేడా కానీ, మోసాలు కానీ జరగవు.
- వీటిని దేశ వ్యాప్తంగా ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు ఎక్కడ కావాలంటే అక్కడ బియ్యం తీసుకోవచ్చు.
- వన్ నేషన్ వన్ రేషన్ పథకం ద్వారా రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉపయోగకరంగా ఉంటుంది.




### ఉపాధి నివేదిక-2024

- డెవలప్‌మెంట్ ఇంటెలిజెన్స్ యూనిట్ (డీఐయూ) 21 రాష్ట్రాల్లో సర్వే నిర్వహించి 26-35 సంవత్సరాల వయ స్సు గల యువతలో 85% మంది పురుషులు ఉపాధి పొందుతున్నారని, వారిలో 10% మంది గతంలో పని చేసిన తర్వాత ప్రస్తుతం నిరుద్యోగులుగా ఉన్నారని గ్రామీణ యువత ఉపాధి నివేదిక-2024 పేర్కొంది. దీనికి విరుద్ధంగా 26-35 వయస్సులో 40% మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు.
- ఈ నివేదిక ప్రకారం, ప్రస్తుతం ఉపాధి పొందుతున్న యువతలో 70-85% మంది ఉద్యోగాలు నచ్చకపోవడంతో వేరే ఉద్యోగాలకు మారాలని ఆలోచిస్తున్నారు.

**గిగ్ ఎకానమీకి ప్రజాదరణ**

- కెరీర్‌ను మార్చుకోవాలనే లక్ష్యంతో ఎక్కువ మంది యువత చిన్న తయారీ, రిటైల్ లేదా ట్రేడింగ్ వెంచర్లు, ప్రభుత్వ ఉద్యోగాలు, ఉపాధ్యాయ వృత్తి, అకౌంటింగ్, ఫ్రంట్ డెస్క్ కస్టమర్-ఫేసింగ్ వంటి క్లరికల్ ఉద్యోగాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ ప్రాధాన్యతలు గ్రామీణ భారతదేశంలో ఈ వ్యాపారాలకు పెరుగుతున్న డిమాండ్ గిగ్ ఎకానమీకి పెరుగుతున్న ప్రజాదరణను ప్రతిబింబిస్తున్నాయని నివేదిక తెలిపింది.

**ఆర్థిక సవాళ్లు**

- కెరీర్‌ను మార్చుకోవాలని చూస్తున్న యువకులు ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. దాదాపు ప్రతి ముగ్గురిలో ఒకరు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తక్కువగా ఉన్నాయి. ఈ సవాళ్లు గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన ఆర్థిక వనరులు, మరింత వైవిధ్యమైన ఉపాధి అవకాశాల అవసరాన్ని చూపుతున్నాయని నివేదిక పేర్కొంది.



- ఇన్‌స్టిట్యూట్ ఫర్ హ్యూమన్ డెవలప్‌మెంట్, ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ కలిసి విడుదల చేసిన ఇండియా ఎంప్లాయ్‌మెంట్ రిపోర్టు-2024 ప్రకారం దేశంలో పని చేయగలిగిన శ్రామికుల సంఖ్య 2011లో 61% ఉంటే 2021 నాటికి 64 శాతానికి పెరిగిందని, ఈ శ్రామిక జనాభాలో 2022 నాటికి కేవలం 37% మందికి మాత్రమే పనులు దొరికాయని ఈ నివేదిక తెలిపింది.
- లేబర్ పార్టిసిపేషన్ రేట్ (ఎల్‌పీఆర్) తాజా రిపోర్టు ప్రకారం..
నిరుద్యోగ రేటు 2008లో 5.41% ఉండగా, 2014లో 5.44, 2020లో 8.00, 2024 జూన్ నాటికి 9.2 శాతానికి చేరుకుంది.
ఈ పరిస్థితి నిరుద్యోగ రెడ్‌జోన్ లాంటిది.

**ఉద్యోగితకు సవాళ్లు**

- సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ (ఏఐ) ప్రభావంతో నిరుద్యోగం మరింత తీవ్రం కానుంది.
- ఐటీ సేవల రంగాల్లో తక్కువ నైపుణ్యం అవసరమైన 6,40,000 ఉద్యోగాలు పోతాయని దేశంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం అనే నివేదికలో ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐఎల్‌వో) ఇటీవల తెలిపింది.
- యువతకు ఉపాధి కల్పించడం దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్ అని ఇండియా ఎంప్లాయ్‌మెంట్ రిపోర్టు-2024 హెచ్చరించింది.

### అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవం

- ఆగస్టు 9ని 'అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం'గా జరపాలని ఐక్యరాజ్యసమితి 1982లో నిర్ణయించింది.
- 'ఆదివాసీల విభిన్న సంస్కృతులు, వారి జీవన విధానంపై ప్రపంచీకరణ ప్రభావం పడుతుంది. ఈ క్రమంలో ఆదివాసీల సమస్యలపై అవగాహన కల్పించేందుకు ఈ దినోత్సవాన్ని యునెస్కో ప్రతి సంవత్సరం నిర్వహిస్తుంది. ఆదివాసీల జీవన విధానం, సంస్కృతిని అందరికీ తెలియజేయడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి ప్రపంచదేశాలు ఏకతాటిపైకి వచ్చేలా చూడటానికి ఐక్యరాజ్య సమితి కృషిచేస్తుంది.
- 2024 థీమ్: 'నాగరిక సమాజానికి దూరంగా ఉండే ఆదివాసీల హక్కుల పరిరక్షణకు పాటుపడాలి' అని ఐక్యరాజ్య సమితి నిర్దేశించింది.

**చారిత్రక నేపథ్యం**



- 1982, ఆగస్టు 9న జెనీవాలో అటవీ వనరుల హక్కుల సమస్యలపై 26 మంది స్వతంత్ర మానవ హక్కుల మేధావులతో వర్కింగ్ గ్రూప్ సమావేశం జరిగింది.
- ఈ సమావేశంలో పాల్గొన్న 140 దేశాల ప్రతినిధులు ఆదివాసీల కోసం కూడా ఒక రోజు ఉండాలని ఐక్యరాజ్యసమితిని కమిటీ కోరగా, ఆదివాసీల సంరక్షణ చట్టాలకు ఐక్యరాజ్యసమితి ఆమోదం తెలిపింది.
- ఈ కమిటీ 1992 నుంచి పది సంవత్సరాల పాటు ప్రపంచ వ్యాప్తంగా తిరిగి ఆదివాసీల సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి విశ్లేషించి 1994 నుంచి 2014 వరకు మధ్య కాలాన్ని ఆదివాసీల అభివృద్ధి కాలంగా పరిగణించింది. ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం ఈ దినోత్సవం నిర్వహించాలని 1994లో ఐక్యరాజ్యసమితి ప్రకటించింది.

**ప్రపంచంలో వీరి జనాభా**

- ఆదివాసీల జీవన విధానం, స్థితిగతులు, నివసించే ప్రదేశాలను బట్టి వారిని అత్యంత వెనుకబడిన తెగలు, సంచార, విముక్త జాతులు, ఆధునిక సమాజానికి అత్యంత దూరంగా ఉండేవారిగా విభజించారు.
- ఐక్యరాజ్య సమితి అంచనాల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 90 దేశాల్లో దాదాపు 48 కోట్ల మంది ఆదివాసీలు నివసిస్తున్నారు. ఇండియాలో 705 ఆదివాసీ తెగలు ఉన్నాయి. దేశ జనాభాలో వీరి వాటా సుమారు 9 శాతం.
- ఐక్యరాజ్యసమితి లెక్కల ప్రకారం ప్రపంచంలో 200 ఆదివాసీ తెగలు అడవుల్లో నివసిస్తున్నాయి. భారతదేశంలో అండమాన్ నికోబార్ దీవుల్లో సెంటినలీస్ తెగ ప్రధాన స్రవంతికి దూరంగా ఉంటుంది.

**ఆదివాసీల మనుగడకు ముప్పు**

- ఇటీవల ఈ ప్రాంతాల్లో పర్యాటక కార్యకలాపాలు పెరిగాయి. దాంతో స్థానిక తెగలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు ఏర్పడి వారిలో వ్యాధి నిరోధక శక్తి తగ్గి వివిధ రోగాల బారిన పడుతున్నట్టు సీసీఎంబీ శాస్త్రవేత్తలు వెల్లడించారు.
- అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ సర్వైవల్ ఇంటర్నేషనల్ అధ్యయనం ప్రకారం బ్రెజిల్‌లోని అకౌంటుసు, ఆవ తెగలు తమ అస్తిత్వాన్ని పూర్తిగా కోల్పోయాయి. యైఫో కవహివా (బ్రెజిల్), మాష్కో పిరో (పెరూ), అయోరియో (పరాగ్వే), పలవాన్ (ఫిలిప్పీన్స్) తదితర ఆదిమ తెగల జనాభా కేవలం వందల్లో ఉన్నట్లు ఆ అధ్యయనం వెల్లడించింది. అండమాన్ నికోబార్ దీవుల్లోని గ్రేట్ అండమానీస్, జార్వాస్, సెంటినలీస్ తెగలు కూడా పర్యటకం, రహదారుల నిర్మాణం ఇతర అభివృద్ధి కార్యక్రమాల వల్ల అస్తిత్వాన్ని కోల్పోతున్నాయి.

**ఆదివాసీల హక్కుల పరిరక్షణ**

- ఆదివాసీల హక్కుల పరిరక్షణకు దేశంలో అటవీ హక్కుల చట్టం-2006, పీసా చట్టం-1996, రాజ్యాంగంలోని అనేక అధికరణలు వారికి ప్రత్యేక హక్కులను కల్పిస్తున్నాయి.
- ఈశాన్య భారతంలో స్వయంప్రతిపత్తి కౌన్సిళ్ల ద్వారా స్థానిక ఆదివాసీ పరిపాలనకు ప్రత్యేక ఏర్పాట్లు జరిగాయి. డేబార్, షాషా సంఘాలు వారి అభివృద్ధి కోసం సూచనలెన్నో చేశాయి.

మల్లవరపు బాలలత
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్



### విద్య, ఉద్యోగ సమాచారం

**ప్రాజెక్ట్ సైంటిస్టులు...**

**నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రీసెర్చ్ (ఎన్‌సీసీఆర్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 42
- పోస్టులు: ప్రాజెక్ట్ సైంటిస్ట్, సీనియర్ రీసెర్చ్ ఫెలో, సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: సెప్టెంబర్ 6
- వెబ్‌సైట్: http://www.nccr.gov.in

**ఐవోఎల్‌లో...**

**ఇండియన్ ఆప్టెల్ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 13
- పోస్టులు: సీనియర్ ప్రాజెక్ట్ ఇంజినీర్, డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్
- విభాగాలు: టెక్నికల్, ఫైనాన్స్
- అర్హతలు, ఎంపిక, చివరితేదీ తదితరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- వెబ్‌సైట్: https://www.indiaoptel.in

**ఇంజినీర్స్ ఇండియాలో...**

**ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 77
- పోస్టులు: సైంటిఫిక్ ఆఫీసర్, ఇంజినీర్, సీనియర్ మేనేజర్, మేనేజర్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: సెప్టెంబర్ 4
- వెబ్‌సైట్: http://www.engineersindia.com

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : ఆధునిక భారతదేశ చరిత్ర కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# రిట్ జారీ చేసే విధానాన్ని ఏ దేశం నుంచి గ్రహించారు?

గ్రూప్స్ ప్రత్యేకం
పాలిటీ బిట్స్

**ఆగస్టు 18 తరువాయి...**

241. చట్టాలను పూర్వానువర్తి చేయడాన్ని నిషేధించిన రాజ్యాంగ నిబంధన ఏది?
1. 19 2. 20
3. 21 3. 22

242. శిక్ష నుంచి రక్షణ, ద్వంద్వ శిక్షల నిషేధం ఏ నిబంధన ద్వారా కల్పించారు?
1. 14 2. 20
3. 25 4. 30

243. వ్యక్తిగత స్వేచ్ఛ, ప్రాణరక్షణ హక్కు ఏ నిబంధన ద్వారా కల్పించారు?
1. 20 2. 21
3. పై రెండు 4. 22

244. కింది వాటిలో ఏ కేసు జీవించే హక్కుకు సంబంధించింది?
1. గోపాలన్ కేసు 2. మేనకా కేసు
3. పై రెండు 4. ఏదీ కాదు

245. చట్టం నిర్ధారించిన పద్ధతి అనే భావన సుప్రీంకోర్టు ఏ కేసులో ప్రతిపాదించింది?
1. గోపాలన్ కేసు 2. మేనకా కేసు
3. రాఘవన్ కేసు
4. ఇందిరా సహాని కేసు

246. కింది వాటిలో జీవించే హక్కులో అంతర్భాగం అయిన హక్కు ఏది?
ఎ. జీవనోపాధి హక్కు
బి. ఆరోగ్య హక్కు
సి. ఉచిత న్యాయ సహాయపు హక్కు
డి. విదేశీ పర్యటన హక్కు
ఇ. అత్యవసర వైద్య సహాయం పొందే హక్కు
1. ఎ, బి, సి, డి, ఇ
2. ఎ, బి, సి, డి
3. ఎ, బి, డి 4. ఎ, సి, డి

247. 1993లో సుప్రీంకోర్టు విద్యాహక్కును ఏ నిబంధనలో అంతర్భాగం అని పేర్కొంది?
1. 20 2. 21
3. 22 4. 23

248. ప్రాథమిక విద్యా హక్కు విషయంలో సరైనది?
ఎ. నిబంధన 21 (ఎ)లో పొందుపరచబడింది
బి. 6 నుంచి 14 సంవత్సరాల బాలబాలికలకు ఈ హక్కు లభిస్తుంది
సి. ఈ హక్కు 86వ సవరణ ద్వారా 2002లో చేర్చబడింది
1. ఎ, బి, సి 2. బి, సి
3. ఎ, సి 4. ఎ, బి

249. నిరోధక నిర్బంధ చట్టాలను రూపొందించే అధికారం ఎవరిది?
1. పార్లమెంట్ 2. రాష్ట్ర శాసనసభ
3. 1 లేదా 2 4. రాష్ట్రపతి

250. నిరోధక నిర్బంధం ఆధారంగా ఎంత కాలం నిర్బంధించవచ్చు?
1. 2 నెలలు 2. 3 నెలలు
3. 4 నెలలు 4. 6 నెలలు

251. జతపరచండి.

| సెక్షన్-ఎ<br>నిరోధక నిర్బంధ చట్టం | సెక్షన్-బి<br>చట్టం చేసిన సంవత్సరం |
|---|---|
| ఎ. ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం | 1. 1950-69 |
| బి. అంతర్గత భద్రతా చట్టం | 2. 1971-78 |
| సి. విదేశీ మారక సంరక్షణ స్మగ్లింగ్ కార్యకలాపాల నివారణ చట్టం | 3. 1974 |
| డి. జాతీయ భద్రతా చట్టం | 4. 1980 |
| ఇ. టాడా | 5. 1985-95 |

1. ఎ-1, బి-2, సి-3, డి-4, ఇ-5
2. ఎ-2, బి-3, సి-4, డి-5, ఇ-1
3. ఎ-3, బి-4, సి-5, డి-1, ఇ-2
4. ఎ-4, బి-5, సి-1, డి-2, ఇ-3

252. కింది వాటిలో సరైన జత?
1. పోటా చట్టం- 2002-04
2. అక్రమ రవాణా నిరోధక చట్టం-1956
3. బ్లాక్ మార్కెటింగ్ నిరోధక చట్టం-1980 4. పైవన్నీ

253. ఏ దేశాల్లో నిరోధక నిర్బంధ చట్టాలు అమల్లో ఉన్నాయి?
1. భారత్ 2. అమెరికా
3. చైనా 4. పైవన్నీ

254. జతపరచండి.

| సెక్షన్-ఎ<br>వెట్టి చాకిరీ నిషేధ చట్టాలు | సెక్షన్-బి<br>చట్టం చేసిన సంవత్సరం |
|---|---|
| ఎ. బాండెడ్ లేబర్ అబాలిషన్ చట్టం | 1. 1976 |
| బి. కనీస వేతన చట్టం | 2. 1948 |
| సి. కాంట్రాక్ట్ లేబర్ చట్టం | 3. 1970 |
| డి. సమాన వేతన చట్టం | 4. 1976 |

1. ఎ-1, బి-2, సి-3, డి-4
2. ఎ-2, బి-3, సి-4, డి-1
3. ఎ-3, బి-4, సి-1, డి-2
4. ఎ-4, బి-1, సి-2, డి-3

255. అక్రమ మానవ రవాణా, వెట్టి చాకిరీ నిషేధం రాజ్యాంగంలో ఏ నిబంధన ద్వారా కల్పించబడింది?
1. 21 2. 22 3. 23 4. 24

256. బాల కార్మిక నిషేధ చట్టం ఎప్పుడు రూపొందించారు?
1. 1985 2. 1986
3. 1987 4. 1988

257. బాలల హక్కుల రక్షణ కమిషన్ చట్టం రూపొందించిన సంవత్సరం?
1. 2004 2. 2005
3. 2006 4. 2007

258. జతపరచండి.

| | |
|---|---|
| ఎ. ఒడిశా | 1. 1967 |
| బి. మధ్యప్రదేశ్ | 2. 1968 |
| సి. అరుణాచల్‌ప్రదేశ్ | 3. 1978 |
| డి. తమిళనాడు, గుజరాత్ | 4. 2003 |

1. ఎ-1, బి-2, సి-3, డి-4
2. ఎ-2, బి-3, సి-4, డి-1
3. ఎ-3, బి-4, సి-1, డి-2
4. ఎ-4, బి-1, సి-2, డి-3

259. నిబంధన 26 ప్రకారం మత సంస్థ అంటే?
1. కొంత మంది వ్యక్తులు సమూహమై ఉండాలి, వారికి ఉమ్మడి సిద్ధాంతాలుండాలి
2. ఉమ్మడి వ్యవస్థ ఉండాలి
3. ఒక నిర్ణీతమైన పేరు ఉండాలి
4. పైవన్నీ ఉండాలి

260. నిబంధన 28 ప్రకారం విద్యా సంస్థ అంటే?
1. రాజ్యం ద్వారా నిర్వహించే విద్యా సంస్థలు
2. ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యా సంస్థ
3. ప్రభుత్వ నిధులు పొందే విద్యా సంస్థలు 4. పైవన్నీ

261. మైనారిటీల రక్షణకు సంబంధించిన నిబంధన ఏది?
1. 29 2. 30
3. 31 4. 32

262. ఏ కేసులో సుప్రీంకోర్టు మైనారిటీ విద్యా సంస్థలకు స్వయం నిర్వహణ హక్కు ఉందని పేర్కొంది?
1. ఏకే గోపాలన్ / మద్రాస్ రాష్ట్ర కేసు
2. మేనకాగాంధీ / యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
3. మినర్వామిల్స్ / యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
4. టి.ఎం.ఎ.పాయ్ ఫౌండేషన్ / కర్ణాటక రాష్ట్ర కేసు

263. ఈ హక్కులు లేనిదే రాజ్యాంగమే లేదు, ఇది రాజ్యాంగానికి హృదయం వంటిది అని అంబేద్కర్ ఏ హక్కును గురించి వర్ణించారు?
1. విద్యా సాంస్కృతిక హక్కు
2. రాజ్యాంగ పరిహార హక్కు
3. ఆస్తి హక్కు
4. మత స్వాతంత్ర్యపు హక్కు

264. ఏ నింబధన ద్వారా సుప్రీంకోర్టు ప్రాథమిక హక్కుల రక్షణకు రిట్లు జారీ చేస్తుంది?
1. 13 2. 32 3. 42 4. 226



265. రాజ్యాంగం అమల్లోకి రాకముందు ఏ హైకోర్టుకు రిట్లు జారీ చేసే అధికారం ఉండేది?
ఎ. కలకత్తా
బి. బొంబాయి హైకోర్టు
సి. మద్రాస్ హైకోర్టు
1. ఎ, బి, సి 2. ఎ, బి
3. ఎ 4. రాజ్యాంగం అమల్లోకి రాకముందు ఏ హైకోర్టుకు రిట్ జారీ చేసే అధికారం లేదు

266. రిట్ జారీ చేసే విధానం ఏ దేశం నుంచి గ్రహించారు?
1. ఇంగ్లండ్ 2. అమెరికా
3. జపాన్ 4. సౌతాఫ్రికా

267. రాజ్యాంగం మూడో భాగం వెలుపల ఉన్న హక్కుల రక్షణకు రిట్లు జారీ చేసే అధికారం ఎవరికుంది?
1. హైకోర్టు 2. సుప్రీంకోరు
3. పై రెండు 4. దేనికీ లేదు

268. కింది వాటిలో సరైన వ్యాఖ్య ఏది?
1. రిట్ల జారీకి హైకోర్టును ఆశ్రయించినప్పుడు తప్పనిసరిగా జారీ చేయాలి
2. రిట్ల జారీకి సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తిరస్కరించవచ్చు
3. రిట్ల జారీకి ఏ కోర్టును ఆశ్రయించినా తిరస్కరించే అవకాశం లేదు
4. పైవేవీ కావు

269. కింది ఏ సందర్భంలో హెబియస్ కార్పస్ రిట్ జారీ చేయవచ్చు?
1. చట్ట బద్ధంగా ఒక వ్యక్తిని నిర్బంధించినప్పుడు
2. కోర్టు అనుమతితో నిర్బంధించినప్పుడు
3. ఒక కోర్టు అధికార పరిధికి వెలుపల ఒక వ్యక్తిని నిర్బంధించినప్పుడు
4. పైవేవీ కావు

270. రాజ్యాంగంలోని కింది వాటిలో లేని రిట్ ఏది?
1. హెబియస్ కార్పస్ 2. ఇంజక్షన్
3. మాండమస్ 4. సెర్షియోరరీ

271. జరతపరచండి.

| సెక్షన్-ఎ (రిట్లు) | సెక్షన్-బి (రిట్లు అర్థం) |
|---|---|
| ఎ. హెబియస్ కార్పస్ | 1. టు హ్యావ్ ఎ బాడీ |
| బి. మాండమస్ | 2. వీ కమాండ్ |
| సి. ప్రొహిబిషన్ | 3. టు ఫర్‌బిడ్ |
| డి. సెర్షియోరరీ | 4. టు సర్టిఫై ఆర్ టు ఇన్‌ఫార్మ్ |
| ఇ. కోవారెంటో | 5. బైలేట్ అథారిటీ ఆర్ వర్డ్ |

1. ఎ-1, బి-2, సి-3, డి-4, ఇ-5
2. ఎ-2, బి-3, సి-4, డి-5, ఇ-1
3. ఎ-3, బి-4, సి-5, డి-1, ఇ-3
4. ఎ-4, బి-5, సి-1, డి-2, ఇ-3

272. కింది వాటిలో ఏ పరిస్థితుల్లో మాండమస్ జారీ చేసే అవకాశం లేదు?
ఎ. ప్రైవేట్ వ్యక్తులపై జారీ చేయకూడదు
బి. ఒక అధికారి నిర్వహించే విధి విచక్షణాత్మకమైనప్పుడు
సి. ఒక కాంట్రాక్టు ఆధారిత విధి నిర్వహించవలసినప్పుడు
డి. రాష్ట్రపతికి, గవర్నర్లకు విరుద్ధంగా
ఇ. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి విరుద్ధంగా
1. ఎ, బి, సి, డి, ఇ 2. ఎ, బి, సి, డి
3. ఎ, డి, ఇ 4. డి మాత్రమే

273. అనర్హులు ప్రభుత్వ పదవులు చేపట్టకుండా నిరోధించే రిట్ ఏది?
1. ప్రొహిబిషన్ 2. మాండమస్
3. కోవారెంటో 4. ఇంజక్షన్

274. కింది వాటిలో న్యాయస్థానాలపై జారీ చేసే రిట్ ఏది?
1. సెర్షియోరరీ 2. కోవారెంటో
3. ప్రొహిబిషన్ 4. 1&3

275. ఒక విధి తప్పనిసరిగా చేపట్టమని జారీ చేసే రిట్ ఏది?
1. హెబియస్ కార్పస్
2. మాండమస్
3. ప్రొహిబిషన్ 4. సెర్షియోరరీ

276. కింది కోర్టు నుంచి ఒక కేసు బదిలీ చేయడానికి ఒక తీర్పు రద్దు చేయడానికి హైకోర్టు జారీ చేసే రిట్?
1. హెబియస్ కార్పస్
2. సెర్షియోరరీ
3. ప్రొహిబిషన్ 4. కోవారెంటో

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 241.2 | 242.2 | 243.2 | 244. 3 |
| 245.1 | 246.1 | 247.1 | 248. 1 |
| 249.3 | 250.2 | 251.1 | 252. 4 |
| 253.1 | 254.1 | 255.3 | 256. 2 |
| 257.2 | 258.1 | 259.4 | 260. 4 |
| 261.1 | 262.4 | 263.2 | 264. 2 |
| 265.4 | 266.1 | 267.1 | 268. 4 |
| 269.4 | 270.2 | 271.1 | 272. 1 |
| 273.3 | 274.4 | 275.2 | 276. 2 |

విన్నర్స్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..